
## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలి



**విఆర్ పురం-సత్య నిష్ఠ** :పోలవరం జిల్లా విఆర్ పురం మండలం చిన్న మట్ట పల్లి గ్రామ పంచాయతీ సున్నవారిగూడెం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని సున్నం రంగమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆమె మాట్లడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామస్థులు అష్ట శ్వర్యాలతో విలసిల్లాలని గ్రామంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని భక్తులకు సూచించారు వినాయక మండపం వద్ద సున్నం రంగమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

17 గురువారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి: కొండ హరీష్ గౌడ్

**సత్య నిష్ఠం ఆర్ సి హుజుర్నగర్**

తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17 ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బుధవారం ఆర్ డి ఓ, శ్రీనివాసులు యమ్ ఆర్ ఓ బండ కవిత గార్లకుబీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ నాటి హైదరాబాద్ నిజం నవాబ్ మరియు రజాకార్ల ఆకృత్యాలకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడి తెలంగాణ విమోచన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ,¬ సెప్టెంబర్ 17 ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేకమైన స్థానం ఉందని అలాగే ఈ చారిత్రక దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ద్వారా విమోచన పోరాటంలో త్యాగాలు చేసిన వీరుల చరిత్రను ప్రజలకు, నేటి తరం యువతకు మరింత చేరువ చేయాలని, అలాగే ఈ యొక్క విరోచితమైన పోరాటానికి మద్దతుగా ఉక్కుమనిషి, నాటి భారతదేశ ఉపప్రధాని శ్రీ సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారు రజాకారులను అణిచివేసి ఆపరేషన్ పోలో ద్వారా నాలుగే నాలుగు రోజుల్లో అనగా సెప్టెంబర్ 13న ప్రారంభమై 17న ఈ తెలంగాణ ప్రాంతానికి, తెలంగాణ



ప్రజలకు విమోచనం కలిగించారని ఈ చరిత్ర అంతా కూడా పాఠ్యపుస్తకాలు మరియు మ్యూజియంల ఏర్పాటు ద్వారా నేటి తరం పిల్లలకు, యువకులకు తెలియ జేయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు బిఎల్ఎ1 తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శిలు గుండా గోపి, రాళ్లబండి రామారావు, జిల్లా దళిత మోర్చా నాయకులు మేళ్ళచెరువు లక్ష్మణ్, జిల్లా ఓబిసి మోర్చా కార్యదర్శి కంటు నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, పట్టణ యువ మోర్చ అధ్యక్షుడు సతి బల్వంత్ సింగ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారం, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ.



**కోదాడ - సెప్టెంబర్ 16 (సత్యనిష్ఠ)** కోదాడ పట్టణం లోని పోలీస్ స్టేషన్ ప్రక్కన చెరువు కట్ట బజారు లో ఎండి రహమత్ వెన్నుపూస సమస్య, అనారోగ్యం తో బాధ పడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒక నిరుపేద ఇంటి యజమాని, తన కుటుంబాని కి, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యం లో, దాతలు మేళ్లచెరువు గ్రామానికి చెందిన ఎస్టిఆర్ బాలు, కోదాడ పట్టణం లోని రామాలయం గుడి అర్చకులు కాందూరి వంశీ కృష్ణ చార్యుల సహకారం తో నిత్యావసర సరుకుల ను బుధవారం పంపిణీ చేశారు. తీవ్ర అనారోగ్యం కారణంగా ఎండి రహమత్ కుటుంబ యజమాని ఉపాధి కోల్పోయి, కుటుంబ పోషణ భారంగా మారిన విషయాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు గుర్తించారు. ఈ క్రమం లో దాతల సహాయాన్ని కూడ గట్టి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వారికి నెల రోజుల కు సరిపడా బియ్యం (రైస్) తో పాటు వంట నూనె, పప్పులు, కారం, ఉప్పు వంటి వివిధ రకాల కిరాణా సరుకుల ను ప్రెస్ క్లబ్ ప్రతినిధులు స్వయంగా వెళ్లి అంద జేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం అంజి మాట్లాడు తూ.. సమాజం లో కష్టాల్లో ఉన్న వారిని ఆదు కోవడం అందరి బాధ్యతని, అనారోగ్యంతో ఉన్న ఆ కుటుంబానికి తమ వంతు సాయం. తమ పిలుపు నకు స్పందించి సరుకుల పంపిణీ కి సహకరించిన దాతల కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్ట కాలం లో తమకు సరుకులు అందించి ఆదు కున్నందుకు ఎండి రహమత్ నిరుపేద కుటుంబ సభ్యులు ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో, కన్నీటి పర్యంత మవుతూ కృతజ్ఞతలు చెప్పు కున్నారు. అంజి సభ్యులకు పలు సూచనలు చేశారు. సమాజానికి సేవ చేసే మహా వృక్షాలుగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఎదగాలని, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు వారి విజయాలు స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, క్రమ శిక్షణ తో ముందుకు వెళ్లాలని, కోదాడ ప్రెస్ క్లబ్ సభ్యులు కాలర్ ఎగరేసుకొని తిరుగుటం కాదు, ఆత్మనున్యత భావాన్ని ప్రతి ఒక్కరు విడిచి ఉత్సాహంగా మంచి లక్ష్యాల వైపు వెళ్లాలని, మీడియా ప్రస్తుతం జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తుందని, సోషల్ మీడియా ప్రభావం వల్ల క్షణాల్లో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని మంచి పునాదులే భవిష్యత్తు కు విజయాలని సేవ చేసే మహావృక్షాలుగా ఎదుగుతూ ప్రతి ఒక్కరి తో స్నేహ పూర్వకంగా ఉంటూ ఆప్యాయంగా, అభిమానం తో, గౌరవంగా మెలిగి మంచి చెడుల విషయంలో స్పూర్తిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బాణాల అబ్రహాము, ప్రధాన కార్యదర్శి బండారు నాగరాజు, కోశాధికారి నూరుద్దీన్ కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, మాతంగి రవి, జగన్మోహన్రావు, రహీం, వెంకటేశ్వర్లు, రమేష్, గోపీచంద్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన ఉద్యమ కారులకు తగిన గుర్తింపు లభించాలి

- **ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం అనంతగిరి మండల కన్వీనర్ గా బచ్చు రాజ్యం**
- **ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు**
- **జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్**



**కోదాడ - సెప్టెంబర్ 16 (సత్యనిష్ట)** స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను గుర్తించేందు కు పోలీస్ రికార్డులు అందించే లా చొరవ చూపుతున్న రాష్ట్ర డిజిపి సీవీ ఆనంద్‌కు, గుర్తింపు కమిటీ సభ్యుల కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామా రావు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ లో బుధవారం జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ కారుల వివరాల సేకరణ కు ప్రభుత్వం కమిటీ వేయడం శుభ పరిణామ మన్నారు. ఉద్యమ కారుల త్యాగాలు, పోరాటాల ను గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించేందు కు ప్రభుత్వం చేపడు తున్న చర్యల ను కొనియాడారు. ఇదే సమావేశంలో అనంతగిరి మండల ఉద్యమకారుల ఫోరం మహిళా కన్వీనర్‌గా బచ్చు రాజ్యం ను ఎన్నుకుని ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ నియామక పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు ఏనుగుల ఏల్లేశ్వరరావు, అనంతగిరి మండల అధ్యక్షు లు ధరావత్ సైదులు, ఉద్యమ కారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఔరవాణి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

- గ్రామ సర్పంచ్ జక్కలి పరమేష్




నల్లగొండ-సెప్టెంబర్ 16 (సత్య నిష్ట) ఔరవాణి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను అని ఆ గ్రామ సర్పంచ్ జక్కలి పరమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామం నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం లో ఉందని అన్నారు. తమ గ్రామానికి 11 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని అన్నారు.కాంగ్రెస్ పాలన లో అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ముందుకు వెళు న్నాం అన్నారు. నిధులు కూడా గ్రామానికి వస్తున్నాయన్నారు.కానీ కేంద్ర ప్రభు త్వం నిధులు మాత్రం సరిగా రావడం లేదని అన్నారు. తమ గ్రామలో 10 వరకు వినాయక విగ్రహాలను ప్రస్తుతం పెట్టడం జరిగింది అన్నారు. వినాయక విగ్రహాలు పెట్టిన చోట అన్ని రకాలుగా మాలిక వసతులు కల్పించామని అన్నారు. భవిష్యత్తులో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# వెంబాయి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా చేస్తున్నాను

- గ్రామ సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న




**నలగొండ-- సెప్టెంబర్ 16 ( సత్య నిష్ట)**

వేంభాయి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను అని గ్రామ సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న అన్నారు . తమ గ్రామం నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో ఉందని అన్నారు. తాను సర్పంచ్గా గెలిచిన తర్వాత గ్రామ అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేస్తున్నాను అని అన్నారు. తమ గ్రామంలో అర్హత లేని వారికి ఇందిరమ్మ వచ్చాయని , అర్హులకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో కొత్త గ్రామపంచాయతీ బిల్డింగ్ కూడా కొత్తది నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఐదు వినాయక విగ్రహాలు పెట్టడం జరిగిందని అన్నారు. వినాయక విగ్రహాలు పెట్టిన చోట అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని అన్నారు. సందర్భంగా గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నక్క శివ , వార్డ్ మెంబర్లు లింగయ్య, ఉయ్యాల ధనమ్మ, కొంగరక్క ప్రసాద్, ఓర్సు అలివేలు, నాయకులు గుండు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారసులు కమ్యూనిస్టులే

- మతోన్మాదం మన్వాదుల నుండి దేశాన్ని రక్షించు కుందాం
- బెల్లంకొండ వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



**కోదాడ - సెప్టెంబర్ 16 (సత్యనిష్ట)**

తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వారోత్సవాల సందర్భంగా బుధవారం రోజున నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, దొరలకు, జాగిరి దారులకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల స్ఫూర్తితో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని, నాటి చరిత్ర ను, పోరాట స్ఫూర్తిని, వారి త్యాగాన్ని మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందూ, ముస్లిం ల మధ్య జరిగిన వివాదంగా చిత్రీకరిస్తున్న వక్రీకరణ విధానాల ను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. నాడు తెలంగాణ ప్రాంతంలో నైజాం సర్కార్, జమీందారులు, భూస్వాములు, రజాకార్ల నిర్బంధ వెట్టి చాకిరి కి, దోపిడి కి వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ,రైతులు వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, వృత్తి దారులు ఐక్యంగా దున్నే వానికి భూమి కావాలని, వెట్టి చాకిరి పోవాలని, ఎర్రజెండా నాయక త్వంలో సాగించిన మహోత్తర మైన పోరాట మే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట మని తెలిపారు. ఈ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల కు పైగా భూమి ని పేదల కు దక్కిందని, 4 వేలకు పైగా గ్రామాలు విముక్తి పొంది, గ్రామ స్వరాజ్యాల ను ఏర్పాటు చేసు కున్నారని, 4 వేలకు పైగా ప్రజలు, కమ్యూనిస్టు యోధులు, రైతులు, కూలీలు వృత్తిదారులు చని పోయారని తెలిపారు. కౌలు రైతుల కు భూముల పై హక్కును కల్పించే కౌల్దారి చట్టాన్ని సాధించామని చెప్పారు.నాటి యోధుల పోరాట ఫలితంగా నేడు పేదలు అనుభ విస్తున్న ఇనాం భూములు, అసైన్డ్ మెంట్ భూములు, చెరువు శిఖం భూములు వంటివి సాధించుకున్నారని చెప్పారు. ఇలాంటి చరిత్ర కలిగిన పోరాటాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ వక్రీక రించడం మంటే వారి దిగ జారుడు విధానాని కి నిదర్శన మని చెప్పారు. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడం కోసం అమరుల రక్త తర్పణం గావించిన ప్రతి గ్రామంలో సభలు, ఊరేగింపులు జరిపి మత ఉన్మాదుల కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. నేడు అభివృద్ధి పేరు తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల భూముల ను లాక్కొని కార్పోరేట్ శక్తుల కు కట్ట బెడు తున్నారని ఆవేదన వెలి బుచ్చారు. సాయిధ పోరాట స్ఫూర్తి తో భూమి, ఇండ్ల స్థలాలు, ఇండ్లు, సంక్షేమ పథకాల అమలు కై ఐక్యంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాల కు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ముందుగా రత్నవరం గ్రామ తొలి సర్పంచ్ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ పగడాల రామ్ రెడ్డి చిత్ర పటానికి గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అట్లాగే తెలంగాణ సాయిద రైతాంగ పోరాట యోధులు కన్నె బోయిన లింగయ్య చిత్ర పటానికి మాజీ సర్పంచ్ పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి నివాళుల అర్పించడం జరిగింది. కన్నె బోయిన నరసయ్య చిత్ర పటానికి మాజీ సర్పంచ్ పసుపులేటి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, పండ్ల తోటల సంఘం మాజీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కన్నె బోయిన సైదయ్య అభ్యుదయ అకాడమీ రాష్ట్ర నాయకులు మొలుగూరి సురేష్, పగడాల రామ్ రెడ్డి ప్రథమ కుమారుడు బుచ్చి రెడ్డి గ్రామ పెద్దలు సోమా వీరయ్య, కాసాని శ్రీనివాస రావు, కూరాకుల కృష్ణమూర్తి, పల్లి సంజీవరెడ్డి, కన్నబోయిన భాస్కర రావు, కన్నె బోయిన ఉప్పలయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు, వార్డు మెంబర్లు మిరియాల శ్రీను, కూరా కుల వెంకటేశ్వర్లు, రామిని భూపాల్ రెడ్డి, బెల్లంకొండ రాంబాబు, కలకొండ వీరయ్య, మాజీ ఉప సర్పంచ్ మోలుగురు ఉపేందర్, పగడాల శ్రీనివాస్ రెడ్డి ఆర్.ఎం.పి వీఎల్ ఎన్ గౌడ్, రామిని నర్సిరెడ్డి , కూరాకుల శ్రీరాములు, పగడాల రామకృష్ణారెడ్డి, పోలంపల్లి చిన్న వీరయ్య, మిర్యాల గురుస్వామి, రాజుల వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లబెల్లిలో ఆహారంపై అవగాహన సదస్సు

**కోదాడ - సెప్టెంబర్ 16 (సత్యనిష్ట)** కోదాడ నియోజక వర్గ పరిధి లోని నడిగూడెం మండలం తెల్లబల్లి అంగన్వాడీ కేంద్రము లలో పోషక ఆహారం పై అవగాహన, తెల్లబెల్లి గ్రామంలో పోషక ఆహారంలో భాగంగా గర్భిణీ లకు బాలింతలకు పిల్లలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రం లో ద్వారా అందిస్తున్న సేవల ను ప్రతి లబ్ధి దారులు సద్విని యోగం చేసు కోవాలని సూచించారు. పోషణ మాస ప్రతిజ్ఞ



చేయించారు. ఇదే భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ విమలపంగు సరోజినీ, అంగన్వాడి టీచర్లు జి కిరణ్మయి, యమ్. నాగమణి, ఆశా కార్యకర్త.బి.శైలజ, సంఘ బంధ సభ్యులు ఆరోగ్య లక్ష్మి , కమిటీ సభ్యులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# వెంటాడే కలాలు జన్మ స్థానం కోదాడ



**కోదాడ - సెప్టెంబర్ 16 (సత్యనిష్ఠ)** తెలుగు సాహిత్య చరిత్ర లో ఒక అధ్యాయంగా నిలిచిన "వెంటాడే కలాలు- వెనుకబడిన కులాలు" సంకలనానికి కోదాడ జన్మస్థలి కావడం గర్వకారణంగా ఉందని పుస్తక సంపాదకుడు, స్థానికుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. ఓనమాలు దిద్దించి నడక నేర్పిన నడిగూడెం, సామాజిక స్పృహ నందించిన కోదాడ మట్టి స్ఫూర్తి తోనే "వెంటాడే కలాలు" సంకలనం తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఈ నెల 20న జరిగే బీసీ కవుల అలాయ్ బలాయ్ "వెంటాడే కలాలు" పుస్తక రజతోత్సవ సందర్భంగా కోదాడ లో బుధవారం నాడు రాయపూడి చిన్ని, బంగారు నాగమణి, వేముల వెంకటేశ్వర్లు, బాణాల వసంత, సిరికొండ శ్రీనివాస్, పుప్పాల కృష్ణమూర్తి, సరికొండ నరసింహా రాజు తదితరుల నేతృత్వం లో రజతోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ 2001లో పల్లెలు ఛిద్రమై, కుల వృత్తులు ధ్వంసమై, బడుగుల బతుకులు అల్లకల్లోలమై పోతున్న ప్రపంచీ కరణ నేపథ్యం లో "వెంటాడే కలాలు" సంకలనం తీసుకు రావడం జరిగిందన్నారు. ఇందులో 23 మంది బీసీ కవులు తమ ఆత్మకథ నాత్మక వ్యధల్ని ఆవిష్కరించారని అన్నారు. చారిత్రాత్మక మైన రాష్ట్ర స్థాయి దళిత సాహిత్య సదస్సు కి 1995 లో కోదాడ పట్టణ మే ఆతిథ్య మిచ్చి నిర్వ హించిందని గుర్తు చేశారు. 1935 ల నుంచే నడిగూడెం కు గొప్ప సాహిత్య చరిత్ర ఉందన్నారు. రాజా నాయని వెంకట రంగారావు నడిగూడెం సంస్థానం నుంచే విజ్ఞాన చంద్రిక గ్రంథ మండలి పేరున 60 పుస్తకాలు వెలువ రించడం జరిగిందని, సింహావ లోకనం చేశారు. హైదరాబాదు లో 20న జరిగే "వెంటాడే కలాలు రజతోత్సవ సభకు" రాష్ట్రం నలు మూలల నుంచి మూడు (300) వందలకు పైగా బీసీ కవులు హాజ రవుతారని జూలూరు గౌరీశంకర్ తెలియ జేశారు. ఈ సందర్భంగా పుస్తక సంపాదకులు కవి జూలూరు గౌరీశంకర్ ను త్రివేణి, వాగ్దేవి, రేస్ కళాశాలల చైర్మన్ బాణాల వసంత ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో రామ నరసయ్య, హరి కిషన్, పొట్ట జగన్నాథం, షేక్ మీరా, డి.ఎన్. స్వామి, జి.ఎల్.ఎన్ రెడ్డి, జూలూరు వీరభద్రం, బాదేరాము, కొలిచలం శ్రీనివాస్, త్రివేణి డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# రోగుల సహాయకులకు ఆర్అండ్‌బీ శాఖ అల్పాహార వితరణ

- **అభినందించిన డి ఈ ఈ నరసింహారావు**





**నల్గొండ, సెప్టెంబర్ 15 (సత్య నిష్ఠ)**

ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల సహాయకులకు అల్పాహారం,స్వీట్లు పంపిణీ చేశారు.లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో ఆర్అండ్‌బీ అధికారులు పాల్గొని రోగుల సహాయకులకు అల్పాహారం అందించారు.ఈ సందర్భంగా డీఈఈ నరసింహారావు మాట్లాడుతూ.. లైన్స్ క్లబ్ సభ్యులు నిరంతరం అన్నదానం,అల్పాహార వితరణ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రోగుల సహాయకులకు ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో అల్పాహారం అందించడం సంతృప్తినిచ్చిందని తెలిపారు.సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా కొత్త అనుభూతి, ఆత్మసంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా పంచాయతీ కార్యదర్శుల జిల్లా యూనియన్ కార్యదర్శి గుండగోని సతీష్‌గౌడ్ కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని రోగుల సహాయకులకు స్వీట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో ప్రజలు,అధికారులు మరింతగా భాగస్వాములు కావాలని కోరారు.ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ శాఖ తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఈఈ శరత్‌చంద్ర, సట్టు సైదులు, ఏఈఈలు ఎం.డి.మహ మూద్, ఎం.దినేష్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శుల జిల్లా యూనియన్ కార్యదర్శి గుండగోళ సతీష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రఫీ, లైన్స్ క్లబ్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాల ద్వారా కార్మిక ఉద్యమాలను అణచలేరు




- **యస్ వీరయ్య,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**భువనగిరి టౌన్-సెప్టెంబర్ 16 (సత్య నిష్ఠ):** రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాల ద్వారా కార్మిక ఉద్యమాలను అనచాలని చూస్తే గత కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగం గా బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం రైతు బజార్ వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్య ంలో నిరసన దీక్షను నిర్వహించడం జరిగింది. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య గారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాల అమలు కోరుతూ అంగన్వాడీలు ,ఆశాలు, గ్రామపంచాయతీ, వివిధ రంగాల కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిని ముందస్తు అరెస్టులు చేస్తూ మహిళలని చూడకుండా స్టేషన్లకు తరలిస్తూ లాఠించే అర్థీలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ ఎత్తివేసి , ఉద్యమాల్ని అనచాలని చూసిన టిఆర్ఎస్ ప్రభుత్వం విధానాల బాటలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదని దుయ్యబ ట్టారు. ఇప్పటికైన ప్రజాస్వామ్య విలువల కట్టుబడి ప్రభుత్వం నడవాలని సూచన చేశారు. సెప్టెంబర్ 8,9 తేదీలలో ఆశా వర్కర్ ల , అంగన్వాడీ ల సమస్యలపై చలో హైదరాబాద్ సందర్భంగా జలుఖ నాయకులను ,యూనియన్ నాయకులను ,మహిళలు అని చూడకుండా పోలీస్లు ప్రవర్తించి న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికీ విరుద్ధం అని విమర్శించారు. నిరసన దీక్ష అనంతరం జిల్లా ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు గారికి, జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ గారికి నిర్బంధాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీక్షలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, జిల్లా ఆఫీస్ బేరర్స్ దాసరి పాండు, యండి పాషా, దోనురు నర్సిరెడ్డి,మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, గొరిగే సోములు, సిలివేరు రామకుమారి,చెక్క రమేష్,పైళ్ళ గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, మంచాల మధు, తూటి వెంకటేష్, చాపల మారయ్య, మెంటె ఎల్లయ్య, సీస శ్రీను, బందారు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం 10000/- వేతనం ఇవ్వాలి

**నల్గొండ, సెప్టెంబర్ 15 (సత్య నిష్ఠ)**మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం పదివేల రూపాయల వేతనం ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు దండంపల్లి సత్తయ్య యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో యూనియన్ నాయకులతోవిద్యాశాఖ అధికారి శ్రీనివాసరావును కలిసి మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులతో కలిసి కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే మధ్యాహ్నం భోజనం పథకం కార్మి కులకు పదివేల రూపాయల వేతనం నిర్ణయించి అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన ఇచ్చిన హామీని అమలు చేయలేదని ప్రజా పాలనలో కార్మికుల ఆశలు అడియాశలు అయినాయని ఎద్దేవా చేశారు.